# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 08-08-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-08-08 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-08-09 | 2023-08-10 | 2023-08-11 | 2023-08-12 | 2023-08-13 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 1.0 | 2.0 | 2.0 | 1.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.2 | 34.8 | 34.5 | 34.9 | 34.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.5 | 24.7 | 24.3 | 24.8 | 24.1 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 74 | 75 | 73 | 71 | 68 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 53 | 51 | 52 | 49 | 47 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 8 | 6 | 8 | 10 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 280 | 270 | 280 | 280 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 4 | 5 | 5 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ పూత దశలో వుండి, నీటి వసతి వుండి బెట్ట పరిస్థితి నెలకొన్న చోట తప్పనిసరిగా ఒక తడి ఇవ్వవలెను.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వేరుశనగలో రసం పీల్చు పురుగులు ఆశించే అవకాశం ఉన్నది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) థయోక్లోప్రిడ్ 0.25 మి.లీ

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం పిలక దశలో వున్న వరిలో ఆకుముడత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. / లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం వర్షాధారంగా విత్తిన వేరుశనగ బాల్య దశ నుంచి ఊడ దిగే దశ వరకు ఉన్నది. పూత దశ మరియు ఊడ దశలలో వున్న పంట సడలి ఎండిపోయే పరిస్థితులు ఉన్నందున నీటి వసతి వున్న చోట్ల రైతులు తప్పనిసరిగా రక్షక తడి అందించాలి. • నీటి వసతి వుండి అంతరకృషి చేపడుతున్న రైతులు ఆ కలుపు మొక్కలను చాళ్ళ |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | మధ్య వేసి భూమి నుండి నీరు ఆవిరి కాకుండా కాపాడుకోవాలి. • అంతరకృషిగా రైతులు చాళ్ళ మధ్య గుంటకలతో తోలి కలుపు నిర్మూలించుకోవాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటకు పీక పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా పంటకు దగ్గర దగ్గరగా నీటి తడులివ్వాలి. ఎండోసల్ఫాన్ 2 మి.లీ./ లీటరు నీటికి చొ.న. కలిపి పంట నాటిన 6 మరియు 9 వారాలలో పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |